# అభివృద్ధిని చూసి ఓటేయండి

- బీఆర్ఎస్ హయాంలోనే అద్భుత ప్రగతి
- కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకట్లే
- హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- చిగురుమామడి మండలంలో ప్రచారం



గురుకులపల్లిలో మహిళలతో కోలాటం ఆడుతున్న హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

చిగురుమామిడి, నవంబర్ 4 : స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధిని పరుగులు పెట్టించడంతోపాటు గడపగడపకూ సంక్షేమ పథకాలు చేర్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ కొనియడారు. సమైక్య పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధి కుంటుపడిందని, అన్నివర్గాలు అనేక కష్టాలు అనుభవించాయని గుర్తుచేశారు. నాటికి, నేటికీ తేడాను గమనించాలని, అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. తప్పిదారి కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కటిక చీకట్లు తప్పవని, రైతులు కష్టాలు పడాల్సి వస్తుందని హెచ్చరించారు. చిగురుమామిడి మండలంలోని నవాబుపేట, గాగిరెడ్డిపల్లి, బోల్లోనిపల్లి, మకుటంపల్లి, గునుకులపల్లె, ఓగులాపూర్, ఇందుర్తి, లంబాడిపల్లి, సీతారాంపూర్ గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలంటూ గ్రామస్తులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల సతీశ్ మాట్లాడారు. స్వపరిపాలనలో పల్లెలు వికసించేలా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని, బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలో అద్భుతమైన అభివృద్ధి జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ కాళేశ్వర జలాలతో చిగురుమామిడి మండలాన్ని సస్యశ్యామలంగా చేశారని కొనియడారు. ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లినవారు తిరిగొచ్చి వ్యవసాయం చేసుకోవడం సంతోషకరమన్నారు. మెట్ట ప్రాంతమైన మండలంలో ధాన్యరాశులు పండిస్తున్నారని, అధిక దిగుబడిని పొందుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఆయనవెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కర్ర శ్రీహరి, ఎంపీపీ కొత్త వినీత, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

### వొడితెలకు ఘన స్వాగతం

హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ శనివారం చిగురుమామిడి మండలంలో విస్తృత ప్రచారం చేశారు. నవాబుపేట, గాగిరెడ్డిపల్లి, బోల్లోనిపల్లి, మకుటంపల్లి, గునుకులపల్లె, ఓగులాపూర్, ఇందుర్తి, లంబాడిపల్లి, సీతారాంపూర్ గ్రామాల్లో పర్యటించి, ఓట్లు అభ్యర్థించారు. ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కు మంగళహారతులు, బతుకమ్మలతో మహిళలు ఘన స్వాగతం పలికి తిలకం దిద్దారు. డప్పు చప్పుళ్లు, కుల వృత్తుల ప్రదర్శనలతో కుల సంఘాల సభ్యులు, యువకులు స్వాగతించారు. ప్రచారంలో సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపీపీ భేతి రాజిరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్‌రెడ్డి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్‌పర్సన్ రామోజు రజిత తదితరులు పాల్గొన్నారు.



హుస్నాబాద్‌లోని రెండోవార్డులో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## సతీశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 4 : వెనకబడిన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న కోరారు. పట్టణంలోని రెండోవార్డులో శనివారం బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యుడు అయూబ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కే పట్టం కట్టండి



భల్లూనాయక్ తండాలో తెలంగాణ నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హుస్నాబాద్ రూరల్, నవంబర్ 4 : ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్‌కే ప్రజలు పట్టం కట్టాలని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస, అక్కన్నపేట జడ్పీటీసీ భూక్యా మంగ అన్నారు. శనివారం మండలంలోని భల్లూనాయక్‌తండాలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం బంగారు తెలంగాణ అయ్యిందన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించిన ప్రభుత్వం బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. మూడోసారి మళ్లీ సతీశ్ కుమార్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని, ప్రతి ఒక్కరూ కారు గుర్తుకే ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇస్లావత్ రజిత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామ్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## ఇంటింటా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

అక్కన్నపేట, నవంబర్ 4 : బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ కారు గుర్తుకు ఓటేసి, గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు ఓటర్లను అభ్యర్థించారు. శనివారం మండల కేంద్రంతోపాటు గొల్లకుంటలో ఆయన కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేసిన ఎమ్మెల్యే సతీశ్‌ను మరోసారి ఆశీర్వదించి, గెలిపించాల్సికోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు వేస్తే మురుగు కాల్వలో ఓట్లు వేసినట్లు అవుతాయన్నారు. మచ్చలేని నాయకుడు సతీశ్‌కుమార్‌కు మూడోసారి పట్టం కట్టి, మెజార్టీని బహుమానంగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కందుల రాంరెడ్డి, గ్రామ సర్పంచ్ కాశబోయిన యాదయ్య, టౌన్ అధ్యక్షుడు నక్క రాజు, సోషల్ మీడియా ఇన్‌చార్జి మిట్టపల్లి రాజు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అక్కన్నపేటలో ప్రచారం చేస్తున్న సాంబరాజు, మహిళా కార్యకర్తలు

### లక్ష్మారెడ్డి, పాపిరెడ్డి తమ

## వైఖరిని మార్చుకోవాలి

**-గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్**

హుస్నాబాద్, నవంబర్ 4: రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ సభ్యుడు కవ్వ లక్ష్మారెడ్డి, ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ పాపిరెడ్డి తమ వైఖరిని మార్చుకోవాలని గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ హితవు పలికారు. శనివారం హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హుస్నాబాద్‌లో నిర్వహించే సమావేశంలో బీఆర్ఎస్‌కు అనుకూలమా, వ్యతిరేకమా అనేది చెప్పడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీపై బురద జల్లేందుకు ప్రయత్నిస్తే రాష్ట్ర స్థాయి పదవులు అనుభవించిన మిమ్మల్ని ప్రజలు క్షమించరన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారం చేసే సమావేశమైతే దానిని అడ్డుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర జేఏసీ నాయకురాలు రాజేశ్వరి, నాయకురాలు అనురాధ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బుర్ర శ్రీనివాస్‌గౌడ్



ఎల్కతుర్తిలో పార్టీ నాయకులతో కలిసి ప్రచారం చేస్తున్న వొడితెల ఇంద్రనీల్

## బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలి

**గ్రామాల్లో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ తనయుడి ప్రచారం**

ఎల్కతుర్తి, నవంబర్ 4: అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ తనయుడు ఇంద్రనీల్ కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఆయన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీలకతీతంగా బీఆర్ఎస్ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందిస్తున్నదని ఆయన అన్నారు. ప్రతి అర్హుడికి పథకాలు అందేలా ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ కృషి చేశారని చెప్పారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్నివిధాలా అభివృద్ధి చెందిందని, కారు గుర్తుకు ఓటువేసి మరోసారి సతీశ్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఎంపీపీ మేకల స్వప్న, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేశ్, రైల్వే బోర్డు మెంబర్ ఎల్తూరి స్వామి, మార్కెట్ డైరెక్టర్ తంగెడ మహేందర్, ఆర్‌బీఎస్ మండల కో ఆర్డినేటర్ పోరెడ్డి రవీందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సతీశ్‌కు క్షమాపణ చెప్పాలి

- 'పొన్నం' అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి
- జడ్పీటీసీ వంగ రవి, బీఆర్ఎస్ నాయకులు

భీమదేవరపల్లి, నవంబర్ 4: హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పొన్నం ప్రభాకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని జడ్పీటీసీ వంగ రవి డిమాండ్ చేశారు. ముల్కనూరులో శనివారం ఎంపీపీ జక్కుల అనిత, మాజీ ఎంపీపీ సంగ సంపత్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారుపాటి మహేందర్‌రెడ్డితో కలిసి శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తమ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలే తప్ప ఎమ్మెల్యేపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. పొన్నం కరీంనగర్‌లో రెండుసార్లు పోటీ చేసి ఓడిపోయి ఇక్కడకు వచ్చిన విషయాన్ని మరువొద్దని హితవు పలికారు. గౌరవెల్లి రిజర్వాయర్ ఎత్తును పెంచి భూనిర్వాసితులకు దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందించిందన్నారు. అలాంటి గౌరవెల్లి ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించిందని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌పై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మండల సురేందర్, సర్పంచ్ మాడుగుల కొమురయ్య, ఎంపీటీసీలు బొల్లంపల్లి రమేశ్, అప్పని పద్మ, బీఆర్ఎస్ నాయకులు మాక లాజరస్, సల్పాల తిరుపతి, మాడిశెట్టి కుమారస్వామి, శనిగరం సదానందం, దార్న శ్రీనివాస్, ఇల్లందుల బాబు, ఎల్తూరి ప్రభాకర్, మోరె సంజీవ్, రచ్చ సంపత్, మారుపాక శ్రీనివాస్, అప్పని భిక్షపతి, జక్కుల రమేశ్, గడ్డం వెంకన్న, దొంతరవేన వెంకటేశ్వర్లు, అంబాల చక్రపాణి, మాడుగుల అశోక్, గుడికందుల పూర్ణచందర్, సుధాకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు